# సెమీ క్రిస్మస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం, నాగరాజు

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని కరుణాపురం గ్రామ సమీపం లోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం లో దైవజనులు చర్చ్ ఫౌండర్ పాల్సన్ రాజ్, ఫాదర్ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక సందర్భంగా స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం సంఘం సభ్యులు ఎమ్మెల్యేలు కడియం నాగరాజుకు పుష్పగుచ్ఛం శాలువతో సత్కరించి స్వాగతం పలికారు.అనంతరం ప్రార్థన కార్యక్రమం చేపట్టి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలు, బలహీన వర్గాల సేవలో చర్చిల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు దైవజనులు, దైవసేవలు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 21 డిసెంబరు, 2025 | పేజీలు : 06


# అభివృద్ధి పనులను పునర్నిర్మిస్తున్నాం

### మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజల సౌకర్యం కోసం అభివృద్ధి పనులను పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం తూర్పు నియోజవర్గంలోని 19, 21 డివిజన్‌లలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్‌లో రూ.46.50 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైన్ పనులకు, 21వ డివిజన్‌లలో రూ.45లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు డ్రైన్ పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తాను గతంలో ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడు రోడ్లు నిర్మించడం జరిగిందని, తాను మరల ఎంఎల్‌ఏగా ఎన్నికైన తర్వాత దెబ్బతిన్న అట్టి సిసి రోడ్డుల పైనే నూతనంగా రోడ్లు వేయడం జరుగుతుందని, పాత డ్రైన్‌లను పునరుద్ధరించే క్రమంలో భాగంగా పునర్నిర్మాణం చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ రోజు రూ.91లక్షల 50వేలతో నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం వరంగల్ రాంకీ వద్ద తెలంగాణ హౌసింగ్ బోర్డు ద్వారా నిర్మించిన గృహ నిర్మాన సముదాయ భవనాలను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పుర్ఖాన్, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా ఈఈ సంతోష్ బాబు, తహసీల్దారు శ్రీకాంత్, డిఈ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/జనగామ :** గ్రామ పంచాయితి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా ముగిసిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ని పీఆర్‌టీయూ యూనియన్ బృందం సన్మానించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికి అధికారులు, సిబ్బంది, ప్రజల సహకరించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించినందుకు వారికి అభినందనలు తెలిపారు.



# ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భక్తులు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీలో శనివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. భూపాలపల్లి లోని శ్రీ సీతారా మాంజనేయ స్వామి దేవాలయంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. సనాతన ధర్మపరిరక్షణకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ధర్మ ప్రచారం ద్వారా సమాజంలో నైతిక విలువలు, శాంతి, ఐక్యత పెంపొందుతాయని అన్నారు. దివ్య కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, భక్తులు పాల్గొన్నారు.



## ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలలో
# కాంగ్రెస్ సత్తా చూపాలి



### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ సత్తా చూపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి 17 మంది కాంగ్రెస్ సర్పంచ్‌లతో పాటు ఉప సర్పంచ్‌లను మండలంలోని క్యాంపు కార్యాలయంలో వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితి ఎన్నికల ఫలితాలలో కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మెజార్టీ సంఖ్యలో విజయం సాధించడం జరిగిందని ఇదే స్ఫూర్తితో త్వరలో జరిగే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలలో కొనసాగించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్‌లో కొనసాగించి మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని చాటి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 17 గ్రామాల సర్పంచ్‌లను వివిధ గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్‌లను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల ఇండ్ల నిర్మాణం పూర్తయిన పేదలకు ఇవ్వకపోవడం అన్యాయం

**ప్రజాపక్షం/వరంగల్:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు తక్షణమే కేటాయించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌అన్నారు. శనివారం ఎంసిపిఐ(యూ) ఆధ్వర్యంలో దూపకుంట, తిమ్మాపూర్, లక్ష్మి టౌన్షిప్ లలో పూర్తిచేసిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే పేదలకు అందించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ సత్య శారదకు మెమోరాండం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆచరణలో విస్మరిస్తున్నారని, పోరాడితే తప్ప ఇచ్చిన హామీలు అమలు కావటం లేదని, ఈ క్రమంలో గత ప్రభుత్వం అన్ని వసతులతో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి తగిన సమయంలో పూర్తి చేయకుండా వదిలివేశారని, పూర్తి అయిన పంపిణీ చేయలేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచుతుందని ఆశపడితే అందుకు విరుద్ధంగా రెండు సంవత్సరాలు గడిచిన గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్, రామస్వామి, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదెలు, ఐతం నగేష్, మహమ్మద్ మెహబూబ్ భాష, పరిమళ గోవర్ధన్ రాజు, నగర నాయకులు మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, యగ్గేని మల్లికార్జున్, తాటికాయల రత్నంబాబు, చుక్క ప్రశాంత్, యాకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్:** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం చెవు, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల పరిశీలనకు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఈ ఆరోగ్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో చెవు, ముక్కు, గొంతు అత్యంత కీలకమైన అవయవాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి వైద్య బృందంలోని ఇతర వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, నిర్వహించారు.

## విద్యాస్త్ర – స్కల్ప్‌టూ ద ఫ్యూచర్ కార్యక్రమం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఖిలా వరంగల్ మండలం శివనగర్ లోని షైన్ హై స్కూల్లో శనివారం ఐ విల్ టీచ్ మై లెస్సన్ అనే అంశంపై విద్రాస్త్ర స్కల్ప్ టూ ద ఫ్యూచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వారిలోని నైపుణ్యాన్ని చక్కగా కనబరిచారు. వీక్షకులు విద్యార్థుల సృజనాత్మకత వర్ణనాతీతం అన్నారు. పిల్లలు వివిధ రకాల వేషధారణలతో వీక్షకులకు కనువిందు కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బయ్య మానస, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండు రోజుల వ్యవధిలో 13 మందిని కుక్కలు కరిచాయి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల బెడద రోజు రోజుకి ఎక్కువ అవుతూ ఉండడంతో ప్రజలలు భయాందోళన గురవుతున్నారు. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మండలంలో ప్రధాన కూడలిలో వందల సంఖ్యలో సంచరిస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కరుస్తున్నాయి. రహదారులు వెంబటి వెళ్లి పాదచారులపై దాడులు చేస్తున్నాయి. చిన్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు,వృద్ధులు వీధుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. వాజేడు మండలంలోని తాహాసిల్దార్ కార్యాలయల ఆవరణంలో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని రెండు రోజుల వ్యవధిలోనే 13 మందిని కుక్కలు కరవడంతో గాయాల పాలయ్యారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని శుక్రవారం రోజున ఏడుగురు,శనివారం రోజున ఆరుగురిని కరిచాయి. వాజేడు, పాయపట్ల, ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి, జగన్నాధపురం, కొంగాల, దూలాపురం, వీరాపురం, గ్రామాలలో వీధి కుక్కలు కరవడంతో గాయాలు పయాలయ్యారు. వాజేడు నాగరానికి చెందిన యాలం రామయ్య, యాలం సావిత్రి,తంబాడి కృష్ణ, జగన్నాధపురం గ్రామానికి చెందిన లేగల మల్లికార్జున్, సోమిడి సిద్దు, గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన ఇర్పా బిక్షపతి, కారం ఆదినారాయణ, పాయపట్ల గ్రామానికి చెందిన బొల్లె రత్నం,దూల పురం గ్రామానికి చెందిన కొక్కెం ప్రసాద్, కోయవీరాపురం చెందిన సోడి గంగ, నాగరత్నం, ఇప్పగూడెం గ్రామానికి చెందిన కారం వెంకటి వీరందరిని కుక్కల గాటికి గురయ్యారు. రెండు రోజుల వ్యవధిలోని కుక్కల దాడిలో గాయాల పాలయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## వయోవృద్ధుల సంక్షేమం కొసం న్యాయ సేవలు




**ప్రజాపక్షం/వరంగల్:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శనివారం వృద్ధుల సంక్షేమం కొరకు ఏర్పాటుచేసిన న్యాయ సేవల శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంరక్షణ మన సామాజిక, చట్టపరమైన బాధ్యత అని తెలిపారు. ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన ఇంట్లో ఉన్న వృద్ధులకు మనం ఇచ్చే భరోసా, వృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదని, నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం తీసుకువచ్చిందన్నారు. వృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, ఆర్‌డిఓ సుమ, డిఏఓ ఫణి కుమార్, న్యాయవాది ఎస్.కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి డార్కస్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ అధ్యక్షులు మల్లా రెడ్డి, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కొద్ది రోజుల క్రితం ఖిలా వరంగల్ చిల్డ్రన్స్ పార్క్‌లో గుర్రం దాడిలో ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబానికి శ్రీరాం రాజేష్ ఆర్థిక సహాయం చేసిన విషయం తెలిసిందే. స్థానిక మంత్రి కొండా సురేఖతో కూడా సహాయం అందేలా చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావులు కలిపించారు. ఈ సందర్భంగా శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని చూసిన మంత్రి కొండా సురేఖ చలించి ఓదార్చి అధైర్యపడొద్దని మీకు అండగా కొండా దంపతులు ఎల్లవేళలా ఉంటారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం ఇప్పిస్తానని చెప్పి ఉండడానికి డబుల్‌బెడ్రూం ఇల్లు కూడా ఇప్పిస్తానని మాట ఇచ్చారని చెప్పారు. స్థానిక మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సిఐను పిలిచి గుర్రంకు సంబంధించిన యజమానులను పిలిచి వారి చేత కూడా న్యాయం జరిగేలా చెయ్యండని ఆదేశాలు మంత్రి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్, బత్తుల నవీన్ కుమార్, అక్షిత్ పటేల్, ప్రియదర్శిని, శ్రీలత, లత, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటలను పరిశీలన

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో ని గీతాంజలి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు శనివారం వ్యవసాయ పంటలను పరిశీలించారు. డిసెంబర్ 23 న ప్రపంచ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతాంజలి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల పంటలను, మిర్చి తదితర పంటలను విద్యార్థులు పరిశీలించి అవి సాగు చేసే విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి లో పంటల పరిశీలన కు వెళ్లిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పంట చేనులో కలియ తిరిగారు. గ్రామం నుంచి ఎడ్ల బండ్లపై ప్రయాణం చేసి, పంట చేను వద్ద ట్రాక్టర్ పై విద్యార్థులు కూర్చోని ఆనందం గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్నారుల వ్యవసాయ క్షేత్రంలోనే గడిపారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్ 23 న రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థులకు వ్యవసాయ పంటల పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు చిన్న తనం నుంచే వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు, రైతు ల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మిధున్, గుడిపాటి సౌజన్య, ఫీల్డ్ విజిట్ ఇంచార్జిలు ఆస్య, నూకల నాగలక్షీ, ఉపాధ్యాయినిలు కుండె అనిత, శ్రీలక్ష్మి , కావ్య, యాంకి, దేవిక, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి పోషక ఆహారాలను అందించాలి

**ప్రజాపక్షం/వాజేడు:** విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించాలని శనివారం వాజేడు ఎంఈఓ తేజ వెంకటేశ్వర్లు అన్నారు.వాజేడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రుల సమావేశంలో పోషకాహార ఉత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఆహార పదార్థాలతో పోషక విలువలు కలిగిన స్థానికంగా లభించిన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, వారు ఎదుగుదలకు వారి మానసిక నైపుణ్యాలకు ఈ పోషక దోహదలు పడుతున్నాయని తల్లిదండ్రులకు సూచించారు. వయసుకు తగినట్టు పిల్లలకు పోషక పదార్థాలు అందించడం ద్వారా మేధాశక్తి పెరుగుతుందని, పిల్లలందరూ చురుకుగా విద్యాభ్యాసనల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నునావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, తెల్లం రాజ్యలక్ష్మి, జర్పలా వస్య, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నల్లబెల్లి (నర్సంపేట):** అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురిరాజు పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన క్యాతం రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5016లు ఆర్థిక సహాయం చేసి పిల్లల భవిష్యత్తు, విద్య కోసం మా వంతు సహాయం భవిష్యత్తు లో సైతం ఉంటుందని ధైర్యం చెప్పారు. సర్పంచ్ వెంట బిజెపి మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముల్క రాజేష్, గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు బల్ల రాజు, పార్టీ కార్యదర్శి రాపర్తి అనిల్, ఏడో వార్డు సభ్యులు జోగు ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల కర్ణాకర్, మంచాల సోహన్, మార్త రామ్మూర్తి, మార్త నరేందర్, గుర్ర మహేందర్, వాజిత్, అడప రాజబాబు, పులి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల సాధనకు పోరాటాలే మార్గం

**ప్రజాపక్షం/ వరంగల్ :** దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిల సమస్యలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రస్తావనకే రాకపోవడం అత్యంత బాధాకరమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. డిసెంబర్ 1 నుండి 19 వరకు జరిగిన పార్లమెంట్ సమావేశాలలో బిసి రిజర్వేషన్లపై ప్రతిపక్ష, అధికారపక్షాలేవి కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కోట్లాదిమంది ఎస్సి, ఎస్టి, బిసిపేద వర్గాలకు ఉపాధిని కలిగిస్తున్న నరేగా ను రద్దుచేసి ఎవరు కోరుకోని వీబీజీ రామ్ జీ తో సహా 8 బిల్లులను మంద బలంతో ఆమోదించిన పార్లమెంట్ బిసిల డిమాండ్స్ పై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న ఆ సమస్యల్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర శాసనసభలో బిసిలకు విద్యా, ఉద్యోగ, రంగాలలో, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్స్ ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులు పెండింగ్ లో ఉంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు ప్రస్తావించకుండా చర్చకు పెట్టకుండా మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. బిసిలకు రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూనే బిసిలకు తీరని ద్రోహం చేస్తున్నారని, చిత్తశుద్ధి లేని శివ పూజ లేల అన్నట్లుగా వీరి వైఖరి ఉందన్నారు. బిసి రిజర్వేషన్స్ ఇతర డిమాండ్స్ సాధనకై రాజకీయాలకతీతంగా చైతన్యంతో సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

## సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటాం

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు గ్రామఉపసర్పంచ్‌గా అవకాశం కల్పించిన సర్పంచ్ బిల్ల యదగిరికి,వార్డు సభ్యులకు కోడూరి శ్రీకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈసంధర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు,వేలేరు గ్రామపంచాయితీ ఆవిర్భావంనుండి ధళితులకు ఏనాడు ఉపసర్పంచ్‌గా అవాకాశం రాలేదని నేడు రెండోవిడుత జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలలో సర్పంచ్ గా బిల్ల యాదగిరిని గెలిపించగా వార్డు సభ్యునిగా నన్ను గెలిపించగా సర్పంచ్ యాదగిరి సామాజిక న్యాయం చేసి ధళితునికి ఉపసర్పంచ్‌గా అవకాశం కల్పించడం వలన ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇరువురము పాలకవర్గం సమన్వయంతో వేలేరు గ్రామఅభివృద్ధికోసం కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేక రాజు, అనీల్ , పరమేశ్, శంకరయ్య, అఖిల్ పాల్గొన్నారు.

## డిజిటల్ పేమెంట్ చెల్లింపులకు కియోస్క్

ప్రజాపక్షం/హనుమకొండటౌన్: ప్రపంచం మొత్తం డిజిటలైజేషన్ గా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్క వినియోగదారుడు తమ నెల వారి కరెంట్ బిల్లులను ఆన్ లైన్ లో చెల్లించాలని టిజిఎన్పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కోరారు. శనివారం హన్మకొండ నక్కలగుట్ట లోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఏర్పాటు చేసిన డిజిటల్ పేమెంట్ కియోస్క్ ను సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ఆరంభించారు. అలా ఆన్ లైన్ లో చెల్లించే విధంగా చెల్లింపు చేయడం వలన మరుసటి సారి వినియోగదారుడు ఆన్ లైన్ ద్వారా తన నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లింపు చేయడం వలన ప్రతి ఒక్కరు ఆన్ లైన్ కు మొగ్గు చూపుతారని అన్నారు. వినియోగదారులు ఇక్కడ అందుబాటులో ఉంచిన కియోస్క్ ద్వారా తక్కువ సమయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. కియోస్క్ లో సంబంధిత విద్యుత్ బిల్లు పైన ఉన్న యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేస్తే సంబంధిత వివరాలు కనిపిస్తాయని, అందులో పేమెంట్ ఆప్షన్ కు వెళ్ళగానే క్యూఆర్ కోడ్ వస్తుందని, వినియోగదారుని మొబైల్లో యూపిఐ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బిల్లు చెల్లించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ వి. తిరుపతి రెడ్డి , సీజియం ఆర్ చరణ్ దాస్, జియం శ్రీనివాస్, వెంకట కృష్ణ , జయరాజ్ , హన్మకొండ ఎస్ఏఓ నవీన్ కుమార్, డిఈ టెక్నికల్ విజయేందర్ రెడ్డి, హన్మకొండ టౌన్ డి .ఈ సాంబ రెడ్డి, పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ మాజీ చైర్మన్‌ను కలిసిన ఇవి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మానవతా మూర్తి, న్యాయవాది, రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ దేశాయ్ ప్రకాష్ రెడ్డిని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామాజిక అంశాలపై ఆయనతో చర్చించడం జరిగింది. ఆయన చూపిన ఆప్యాయతకు, అందించిన మార్గదర్శక సూచనలకు ఈవి శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఫిజియోథెరపీ, తరగతి గదుల ప్రారంభం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని బధిర, మానసిక దివ్యాంగుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆప్టస్ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్ (చెన్నై) వారు తమ సామాజిక బాధ్యతలో భాగంగా నిర్మించిన నూతన తరగతి గదులు, థెరపీ సెంటర్లను శనివారం ఘనంగా ప్రారంభించారు.ఆప్టస్ సంస్థ వ్యవస్థాపకులు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ యం. ఆనందన్ ఈ గదులను ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలకు అండగా నిలవడం తన జీవితకాల స్వప్నమని, ఆ లక్ష్యం నేడు నెరవేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. **కార్పొరేట్ సామాజిక బాధ్యత :** కార్యక్రమంలో పాల్గొన్న ఆప్టస్ ఏవీపీ అడ్మిన్ ఇన్‌ఛార్జ్ యమ్. శంకర్ మాట్లాడుతూ.. తమ సంస్థ ఆరు రాష్ట్రాల్లో 350 బ్రాంచీలతో కార్యకలాపాలు సాగిస్తోందని, తెలంగాణలో సామాజిక బాధ్యతలో భాగంగా మొట్టమొదటిసారి మల్లికాంబ మనోవికాస కేంద్రానికి తోడ్పాటు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్టస్ తెలంగాణ స్టేట్ హెడ్ యమ్. జయశంకర్, సీనియర్ మేనేజర్ రాజశేఖర్, దయానిధి పాల్గొన్నారు. మల్లికాంబ సంస్థ ప్రతినిధులు బండ రామలీల, ప్రొఫెసర్ పద్మ, బండ సదానందం, కోడం కల్యాణ్, సంస్థ సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల ప్రారంభం



ప్రజాపక్షం/భూపాలపల్లి : పెండింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా శాంక్షన్ అయిన రెండు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ శనివారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జ్యుడిషల్ ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యం బాగున్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహిస్తారని అందుకోసం మూడు జిల్లాల న్యాయ శాఖ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయం అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ సమీపంలో ఏర్పాటు చేసిన కోర్టులను, అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన క్రీడలను వారు ప్రారంభించారు. హై కోర్టు న్యాయమూర్తి, మూడు జిల్లాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఈ.వి.వేణుగోపాల్, హై కోర్టు న్యాయ మూర్తులు నామవరపు రాజేశ్వర్ రావు, బి.ఆర్. మధు సూదన్ రావు లు హై కోర్టు చీఫ్ జస్టిస్ తో కలిసి వర్చువల్ కార్యక్రమం లో అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్.వి.పి సూర్య చంద్రకల, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొహమ్మద్ అబ్దుల్ రఫీ, న్యాయమూర్తులు ఏ. నాగరాజ్, కన్నయ్య లాల్, ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్, జి.అఖిల, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రవణ్ రావు, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణపై మాకు డ్రిల్



ప్రజాపక్షం/భూపాలపల్లి : వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై 22వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో మోరంచపల్లిలో నిర్వహించనున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, పారిశ్రామిక ప్రమాదాల సమయంలో సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాల పై ప్రాయోగాత్మకంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక, ఆరోగ్య, మునిసిపల్, పరిశ్రమల శాఖతో పాటు ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి మాక్ డ్రిల్లు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ




ప్రజాపక్షం/ములుగు: డిసెంబర్ 28, 29తేదీన జనగామ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా సదస్సు, విస్తృత సమావేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ సిద్ధార్థ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ టిఎస్ యూటిఎఫ్ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పోడెం సమ్మయ్య, రెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా కార్యక్రమంలో మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, ములుగు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర శివరాం, జిల్లా నాయకులు ఇర్ప వేణు, కొమరం నాగ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు మంగపేట మండల శాఖ అధ్యక్షుడిగా గుండం పురుషోత్తం ప్రధాన కార్యదర్శిగా మాలోతు రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా మూలకాల వెంకటస్వామి ఎన్నికల అధికారిగా కొండా చెంచయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెట్ పరీక్షల నుండి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గా ఎన్నికయినా పురుషోత్తం మాట్లాడుతు, ప్రతి ఒక ఉపాధ్యాయుల సంక్షేమ మే టిఎస్ యుటిఎఫ్ సంఘం ధ్యేయం అని ప్రతి ఉపాధ్యాయులు కుటుంబం సంక్షేమ నిధిలో సభ్యులు గా చేరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు కార్యవర్గంలో ఉపాధ్యక్షులు గా టెంకిరాల నాగమ్మ గడ్డం శ్రీనివాస్, కోశాధికారి గా వెంకటేశ్వర్లు కార్యదర్శులు గా కృష్ణమూర్తి శ్రీనివాస రావు, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, వందన కల్చరల్ ఇంచార్జి గా కావ్య ప్రవీణ్ పత్రిక ఇంచార్జి గా జోషనేశ్వర్ రావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గా అల్లం శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొప్ప సమ్మరావు, జిల్లా బాధ్యులు వెంకటస్వామి, చెంచయ్య, గడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హరీష్ రావు కలసిన ఏటూరునాగారం సర్పంచ్



ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం: హైదరాబాద్ లో శనివారం మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కాకులమర్రి శ్రీలతను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును అభినందించి సర్పంచ్ కాకులమర్రి శ్రీలతకు శాలువా కప్పి సన్మానించి ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని హరీష్ రావు కోరారు. కాంగ్రెస్ పార్టీ మెడల వంచి భారీ విజయం సాధించటం మంచి పరిణామం అని ఇలాగే రాబోయే రోజుల్లో కూడా జడ్పిటిసి ఎంపీటీ లను ములుగు జిల్లాలో కైవసం చేసుకుని జడ్పీ పీఠం దక్కించుకోవాలని హరీష్ రావు కాకులమర్రి లక్ష్మణ్ బాబుకు సూచనలు సలహాలు ఇచ్చారు.

## 22న ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి మాక్ ఎక్సర్‌సైజ్-కలెక్టర్

ప్రజాపక్షం/జనగామ టౌన్: ప్రకృతి విపత్తులు సంభవించినపుడు వాటిని సమర్థంగా ఎలా ఎదుర్కోవాలో అంశాలపై ఈనెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టాప్ (మాక్) ఎక్సర్‌సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులకు శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్‌ను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్యం, పౌర సరఫరాల, తదితర శాఖల అధికారులు క్రియాశీలకపాత్ర పోషించాలన్నారు.

## పాలకుర్తి ఉపసర్పంచ్‌గా గాదెపాక కిరణ్‌కుమార్

ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తి ఉపసర్పంచ్‌గా గాదెపాక కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 13వ వార్డు సభ్యుడుగా కిరణ్ గెలుపొందడంతో శనివారం వార్డు సభ్యుల సమావేశం నిర్వహించి కిరణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు.

## పిల్లలకు సంబంధించిన చట్టాలపై అవగాహన

ప్రజాపక్షం/ములుగు: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని బాలసదనంను సందర్శించి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించి పిల్లలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. తదనంతరం పిల్లలతో ఘనంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్‌వి పి సూర్య చంద్ర కళ, న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ కమ్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేయించి పిల్లలకు స్వీట్స్, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్యలాల్, పాస్టర్ పాల్, బాలసదనం సిబ్బంది, డిఎల్ఎస్ఏ సిబ్బంది,పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో శని పూజల సందడి

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శనివారం శనిపూజల భక్తుల సందడి నెలకొంది.సుదూర ప్రాంతాల నుండి ఉదయం నుండే భారీగా తరలివచ్చిన భక్తులు త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలోని నవగ్రహాల మంటపం వద్ద శనిపూజలు నిర్వహించారు.

## మహిళలు మార్కెటింగ్ మెళకువలు నేర్చుకొని

# ఆర్థిక పురోగతి సాధించాలి

22న జరిగే ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మహిళలు వ్యవసాయఉత్పత్తులు మార్కెటింగ్ మెలకువలు నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళ సంఘాలను ప్రోత్సహించటం, అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహాయంతో సోసైటిఫర్ కమ్యూనిటీ ఆర్గనైజింగ్ అండ్ పిపుల్ ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా సమాఖ్య మండాలల మహిళ సమాఖ్య అధ్యక్షులు 25 మందిని మహారాష్ట్ర నాసిక్‌లో సయ్యాద్రి ఫామ్స్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు మూడు రోజుల టూర్‌తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదోక సువర్ణ అవకాశం అని నాసిక్‌లో గల సయ్యాద్రి ఫార్మార్స్ ప్రోడ్యూసింగ్ ఆర్గనైజేషన్ రైత ఉత్పత్తి దారుల సమైక్యద్వార వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఏలా విజయం సాధించాలో ఈ క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్ని క్లుప్తంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగటం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్‌డిఓ జైదేవ్ ఆర్య, ఎల్డిఎం హరిబాబు. ఆదనపు డిఆర్‌డిఓ సుదీర్ బాబు.డిపిఎం వాసుదేవ్. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక తదితరులు పాల్గొన్నారు.

22న జరిగే ప్రజావాణి

నిర్వహించటం లేదు: కలెక్టర్




ఈనెల 22న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా నిర్వహించటం లేదని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం సోమవారం కలెక్టరేట్‌కు ఎవ్వరు రావద్దన్నారు.ఆతర్వాత సోమవారం నుండి యదావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## క్షతగాత్రునికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గూడురు గ్రామానికి చెందిన బోయిని ఆఇయలయ్య రాజమణి దంపతుల కుమారుడు బోయిని అనీల్ జీవితంపై విరక్తి చెంది శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన విషయం మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రున్ని పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనీల్‌ఉ మరింత మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు ఆమె సూచించారు. ఏదైనా అవసరం ఉంటే తనకు ఫోన్ చేయాలని ఆఇయలయ్య కుటుంబ సభ్యులకు ధీమా కల్పించారు. బోయిని అనీల్‌ను పరామర్శించిన వారిలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గోమారం చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ ఉన్నారు.



## ఏడుపాయల్లో టెండర్లకు ధర రాకపోవడం వాయిదా

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, ఎగ్జిబిషన్ ఒడి బియ్యంకు బహిరంగ వేలం పాటలు సరైన పాట రానందుకు రద్దు చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఇఓ చంద్రశేఖర్ లు వెల్లడించారు. శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో వివిధ క్రయ విక్రయాల సీల్, బహిరంగ వేలం పాట నిర్వహించారు. గతంలో వేలం పాట లద్వారా వచ్చిన సొత్తు కు సరైన పాట రానందుకు వేలం పాటలు నిలిపి వేయనునట్లు వారు వెల్లడించారు. కాగా గత రెండు పర్యాయాలు వేలం పాటలు నిర్వహించిన గుత్తేదారు లు వేలం పాటలు పాడేందుకు ముందుకు రాక పోవడంతో వేలం పాటలు వాయిదా వేస్తున్నారు. ఇటీవల సుమారు



80 రోజుల పాటు వరదలు రావడంతో ఆలయ మూసివేశారు.. దీంతో ప్రస్తుతం ఉన్న గుత్తేదారులందరూ నష్టాలలోకి వెళ్లిపోయారు. అంతేకాకుండా భక్తులకు సరైన సౌకర్యాలు లేకపోవడంలో భక్తుల సంఖ్య తగ్గినట్లు గుత్తేదారులు బహిరంగంగా చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న గుత్తేదారుల డిసెంబర్ 31 నాటికి వారి కాల పరిమితి ముగుస్తుంది.. ఇప్పటికే కొత్త కాంట్రాక్టర్లు ప్రక్రియ పూర్తి కావాల్సినప్పటికీ వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి.

## వర్గల్ క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శనివారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు తెల్లవారు జామున అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. అనంతరం ఈనెల 30న జరగనున్న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేం



దుకు ఏర్పాట్లు చేయాలని చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.

# స్వాతంత్ర్య భారతంలో మాకు స్వేచ్ఛ లేదా?

గ్రామ దళితుల ఆవేదన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** స్వాతంత్ర్య భారతంలో అన్ని కులాలకు స్వాతంత్ర్యం లభించింది. కానీ మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో ని దళితులకు ఇంకా స్వాతంత్ర్యం లభించలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామానికి సర్పంచ్ స్థానం బీసీ( జనరల్ ) రాగా ఈ సారి ఉప సర్పంచ్ కావాలని గ్రామంలో ని కొంతమంది గ్రామ పెద్దలను దళితులు అడిగారు. దానితో గ్రామంలో ఆధిపత్యం వహిస్తున్న రెండు, మూడు కులాల పెద్దలు ఒప్పుకోకపోవడంతో గ్రామంలో ని ఇతర కులస్తులతో కలసి బహుజన మహా కూటమి ని ఏర్పాటు చేసుకుని ఎన్నికల బరిలో దిగారు. ఉప సర్పంచ్ పదవి దళితులకు ఇస్తామని అన్ని కులాల వారు ఒప్పుకోవడం తో ఈ విషయం మింగుడు పడని ఆధిపత్య కులాలు బహుజన కూటమి సర్పంచ్ అభ్యర్థి ని, ప్యానెల్ వార్డు మెంబర్లను ఓడించారు.ఈ ప్యానెల్ లో గెలుపొందిన ఇద్దరు దళితులలో ఒకరికి ఉప సర్పంచ్ పదవి ఇవ్వమని అడుగుతే మాల,మాదిగ లు మా పక్కన కుర్చీలలో కూర్చుంటారా అని అసభ్యకరమైన పదజాలంతో దూషించారని దీనితో ఆగ్రహించిన దళితులు వారివారి కులవృత్తు లకు స్వస్తి పలికారు. మాదిగ వారు డప్పు కొట్టమని, మాల వారు బ్యాగరి, పని అనగా బొందలు తీయడం, పాడే కట్టెలు తేమని, బైండ్ల వారు పండుగలు చేయమని పారిశుద్ధ్య పనులకు రామని తేల్చిచెప్పారు. కంప్యూటర్ యుగంలో కూడా కులాల పేరు చెప్పి తిట్టడం ఎంతవరకు సమంజసమని దళితులు ప్రశ్నిస్తున్నారు.

ఎస్సి రిజర్వేషన్ ఇప్పటికి రాలే

మండలంలోని పలు గ్రామాల్లో ఒకసారి కాకపోతే ఒక సారి అయిన ఎస్సి రిజర్వేషన్ వచ్చిందని రాని గ్రామాల్లో దళితులకు ఉప సర్పంచ్ పదవి ఇచ్చారని కానీ చల్మేడలో మాత్రం ఇప్పటి వరకు దళితులు సర్పంచ్ కానీ ఉప సర్పంచ్ కానీ అయిన దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల 30 న పౌర హక్కుల దినాన్ని నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్న అది నామమాత్రమే నని వారు స్పష్టంచేశారు.మా దళితుల వాడల్లో మాత్రమే పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గణిత టాలెంట్ టెస్ట్ పోటీలలో ధూల్మిట్ట విద్యార్థులు ప్రతిభ



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ గణితశాస్త్ర ఫోరం ఆద్వర్యంలో ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మండల స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలలో ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థులు మొదటి స్థానంలో టి, రక్షిత, రెండవ స్థానంలో పి.హారిక, మూడవ స్థానంలో కే.సంజన నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య, నిమ్మ సురేందర్‌రెడ్డి, మరియు కాంపెల్లి సమతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, విధ్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. బైరాన్‌పల్లి, కూటిగల్ పాఠశాలల గనిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం పిఏసి చైర్మన్‌గా సాయిలు



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం పిఏసి చైర్మెన్‌గా మెదక్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ యు.సాయిలు శనివారం పదవీ బాద్యతలు చేపట్టారు. ప్రభుత్వం పాలకవర్గాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువరించిన నేపథ్యంలో ఇక్కడ ఇప్పటి వరకు చైర్మెన్‌గా ఉన్న బాదె చంద్రం బాద్యతలు అప్పగించారు. ఈసందర్భంగా నూతనంగా పదవీ బాద్యతలు చేపట్టిన సాయిలు మాట్లాడుతూ సంఘం పరిదిలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్మెన్ బాదె చంద్రం, సీఈవో పుట్టి నర్సింలు, వ్యవసాయాదికారి రాజ్‌నారాయణ, సిబ్బంది శ్రీనివాస్, కొండల్, రమేష్, నరేష్, జ్యోతి, నాగేంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్పీఎల్ ఆటగాళ్ల వేళం

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఆర్‌పిఎల్ నాలుగవ సీజన్ ప్రారంబమైందని, రామాయంపేట ప్రీమియం లీగ్ నాలుగవ సీజన్‌కు సంబందించిన ఆటగాళ్ల వేలం ఆదివారం పట్టణంలోని ప్రగతి రిసార్ట్‌లో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఉమామహేశ్వర్, బసన్నపల్లి మల్లేశంలు శనివారం ఒక ప్రకనటలో తెలిపారు. బిఆర్‌ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారని, ఆర్‌పిఎల్ టోర్నీని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్‌పిఎల్ టోర్నీగా పిలువడం జరుగుతుందన్నారు. వచ్చే సంక్రాంతి జనవరి 10 నుండి 20 వరకు టోర్నీ జరుగుతుందన్నారు. ఆదివారం నిర్వహించే వేలంలో ఎనిమిది ఫ్రాంచైజీలు పాల్గొంటారని, ఆర్‌పిఎల్‌లో ఆడడానికి ధరఖాస్తు చేసుకున్న 180 మంది క్రీడాకారులు వీరందరూ వేలంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.



## పాపన్నపేట పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా సంగమేశ్వర్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జిగా సంగమేశ్వర్ ను నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా ఎఫ్‌ఎసిఎస్ కొత్తపల్లి, పిఎసిఎస్ చీకోడ్ పర్సన్ ఇన్చార్జిగా అసిస్టెంట్ రిజిస్టర్ శంకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తాం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు తొమ్మిది సార్లు నిర్వహించామని,ఇంకా కార్యక్రమాలు నిర్వహిస్తామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ మహేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్,ఆర్ టి సి డిపో మేనేజర్ ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి మంచి పేరు తీసుకురావాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేటలో శనివారం నిర్వహించిన గణితశాస్త్ర ప్రతిభ పాటవ తెలుగు మీడియం విభాగంలో కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభతో మొదటిస్థానంలో నిలిచారు. కేజీబీవీ నుంచి నిఖిత మొదటిస్థానం, సక్కుబాయి ద్వితియస్థానం, జయంతిక మూడోస్థానంలో నిలిచి అందరితో శబాష్ అనిపించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏజీబీవీ ప్రిన్సిపాల్ మంజుల, ఏజీబీవీ గణిత ఉపాధ్యాయురాలు రాధక ప్రత్యేక అభినందించారు. గణిత శాస్త్రంలో జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బీఆర్ఎస్‌సర్పంచ్‌లను సన్మానించిన హరీష్‌రావు

### హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన గుంతపల్లి సర్పంచ్ అనంత్‌రెడ్డి

**ప్రజాఫక్షం/ కొండాపూర్ :** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కొండాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను మా జీ మంత్రి వర్యులు ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీ రు హరీష్‌రావు ,సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఆద్వర్యంలో శనివారం సంగారెడ్డిలోని జెఎస్ఆర్ గార్డెన్ లో సన్మానించి అభినందించారు. నూతన స ర్పంచ్ ,ఉప సర్పంచులు వార్డు సభ్యులు హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగు చ్ఛం అందజేశారు. స్థాని క శాసన సభ్యులు చింతాప్రభాకర్ కొండాపూర్, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్ ,ప్రదాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి,తోపాటు కొం డాపూర్ బీఆర్ఎస్ తరపున గెలుపొందిన స ర్పచ్‌లు ,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు ,మాజీ సర్పంచులు ఎంపిటీసీలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## మండల స్థాయి మాథ్స్ టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి మ్యాచ్ చాలన్ టెస్ట్ పరీక్షలు జెడ్పి బిహెచ్ఎస్ అల్లాదుర్గం పాఠశాలలో శనివారం జరిగాయి ఈ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ టాలెంట్ నందు ఇంగ్లీష్ మీడియం నందు ప్రథమ స్థానంలో కే శివప్రియ జెడ్పి జిహెచ్ఎస్ అల్లాదుర్గ్, రెండవ స్థానము నందు నందకుమార్ జిడ్పిహెచ్ఎస్ ముస్లాపూర్ తృతీయ స్థానంలో హర్షవర్ధన్ జెడ్పి బిహెచ్ఎస్ అల్లాదుర్గ్ అదేవిధంగా తెలుగు మీడియం నందు ప్రథమ స్థానంలో బి రమ్య కేజీబీవీ అల్లాదుర్ ద్వితీయ స్థానంలో భవిత జడ్పిహెచ్ఎస్ గడి పెద్దాపూర్ తృతీయ స్థానంలో భవ్య శ్రీ జడ్పి జి హెచ్ ఎస్ అల్లాదుర్ విద్యార్థులు ప్రతిభను కనబరచడం జరిగింది. ఆయా పాఠశాలల గణిత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మ్యాథ్స్ ఫోరం అధ్యక్షులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు వేణుమాధవ్, వీరప్ప ,స్వప్న, సంజీవయ్య, శ్రీనివాసరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సిసి పరేడ్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ కే, సత్యయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి పెరేడ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకుడిగా అల్లదుర్గం పోలీస్ ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్తయ్య మాట్లాడుతూ ఎన్సిసి పెరేడ్ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ శారీరత దారుఢ్యం, మానసిక వికాసం, దేశభక్తి వంటి అంశాలు విద్యార్థులలో పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం లు వల్ల విద్యార్థులకు ఎంతో మేలని, విద్యార్థులు చదువు తో పాటు సమాజ సేవ అలవాటు చేసుకోవాలి అని కోరారు. కళాశాల అధ్యాపకులు తుకారం, నరసింహారెడ్డి, శ్యామరావు రవీందర్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు విద్యార్థులు పాల్గొన్నారు లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి

### జిల్లా ఎస్పి పరతోష్ పంకజ్



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే వివిద రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఆవిష్కరించారు. ఆకర్షనీయణమైన ప్రకటనలో తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ ఆరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమతగా ఉండాలని ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరని అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను వెబ్‌సైట్లు రూపోదించి తక్కువ పెట్టుబడితో అధిక లాబాలు వస్తాయని చెపుతూ వాట్సప్ టెలిగ్రామ్ ,ఫెస్‌బుక్, ద్వార లింకులు పంపి మోసపూరితమైన వాగ్దానాలతో ఆనెన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆపర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను నమ్మవద్దని అనుమానాస్పద కాల్స్ ,లింకులు ఎదురైతే వెంటన్ సైబర్ క్రైమ్ హెల్ప్ నంబర్ 1930 కాల్ చేయాలని వెబ్ సైట్‌లో పిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్‌రావు, ఇన్స్పెక్టర్స్ రవి సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది ఉన్నారు.

## డీఎస్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### పటాన్‌చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** పటాన్‌చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం శనివారం రోజు డీఎన్ కాలనీలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన క్రిస్మస్ పర్వదినం ప్రేమ,శాంతి, ఐక్యతకు ప్రతీకమని పేర్కొన్నారు. సమాజంలో ఈ విలువలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ వాసులతో స్నేహపూర్వకంగా మెలిగి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22 వ తేదిన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న లేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర పి.ప్రావీణ్య సంబందిత శాఖల అదికారులను ఆదేశించారు. పారిశ్రామిక ప్రమాదాలు, వరదలు, విపత్తులు సంబవించిన సమయాలలో ప్రాణ నష్టం ,ఆస్తినష్టం , నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్దతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ ఆథారిటీ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ సునిర్వహించాలని ఆదేశించారు. ఈ నేఫథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీఐసిసిసి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి రామకృష్ణరావు ఎస్‌డిఎం మేజర్ సుదీర్ ఫైర్ సర్వసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్ తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు ,రెవన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబందిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేట్టాల్సిన అవశ్యకత గురించి తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాదికారులు దిశా నిర్దేశ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో అనుకొని ప్రమాదాలు సంబిస్తే అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి పరిశ్రమ శాఖ అగ్ని మాపక శాఖ వైద్య ఆరోగ్య శాఖ ,రెవెన్యూశాఖ , పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని భారీ మద్యతర,సూక్ష్మ పరిశ్రమలలో ఆయా పరిశ్రమల స్థాయిలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ కోసం తరుచు అధికారులు బృందాలు పరిశ్రమలను తనిఖీ చేస్తూ అవసరమైన భద్రతా ప్రమాణాలు పరిశ్రమంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నట్లు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి ఆస్తి ,ప్రాణ నష్టాలు జరుగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు పారిశ్రామిక ప్రాంతాలలో చేపట్టినట్లు తెలిపారు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచడం రెస్క్యూ టీంలు మెడికల్ టీంలను ఏర్పాటు చేయడంం ఇతర సహాయక చర్యలను యుద్ద ప్రాతిపాదికన చేపట్టినట్లు తెలిపారు. విపత్తులు



సంభవించిన సమయంలో సమర్థవంతంగ ఎదుర్కోనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియ కాన్సరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాదురి,, ,జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్, ఎస్పీ రఘునందన్‌రావు ,జిఎం డిఐసి తుల్జా నాయక్, జిల్లా అ గ్నిమాపక శాఖ అధికారి నాగశ్వరరావు,డిటీఓ అరుణ, కలెక్టర్ విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగ శేఖర్, ఇరిగేషన్ రెవెన్యూ ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, వైద్యారోగ్య పోలీస్ ,మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.